ప్రజాశక్తి
శనివారం 9 ఆగస్టు 2025 5
అనంతపురం

గురువారం సాయంత్రం అనంతపురంలో కురుస్తున్న వర్షం

అదును దాటాక పదును..!

ఆగస్టులో పడుతున్న వర్షాలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఖరీఫ్ సీజన్‌లో ప్రధాన పంటల సాగుకు అదును దాటాక పదును అవుతున్నాయి. జూన్ నుంచి జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకున్నాయి. జులై నెలలో తీవ్ర వర్షాభావం ఉండటంతో పంటల సాగు అత్యల్పంగానే సాగింది. ఇప్పుడు ఆగస్టు మొదటి వారంలో పుట్లూరు మండలం మినహా తక్కిన చోట్ల సాధారణంగా ఈ నెలలో ఇప్పటి వరకు పడాల్సిన దాని కంటే అధికంగానే వర్షపాతం నమోదయింది.

రెండు నెలలు వర్షాభావం

ఖరీఫ్ సీజన్ జూన్‌లో నెలలో ప్రారంభమవుతుంది. అప్పటి నుంచి చూస్తే జూన్, జులై నెలలో వర్షాభావం నెలకొంది. జూన్ నెలలో సాధారణ వర్షపాతం 61.2 మిల్లీమీటర్లు కాగా, 47.9 మిల్లీమీటర్లు మాత్రమే పడింది. అంటే సాధారణం కంటే 21.7 శాతం తక్కువ వర్షపాతం నమోదయింది. ఇక జులై నెలలో సాధారణ వర్షపాతం 64.3 మిల్లీమీటర్లు కాగా, 34.7 మిల్లీమీటర్లే పడింది. సాధారణం కంటే 46 శాతం తక్కువ వర్షపాతం నమోదయింది. ఇక ఆగస్టు మాసం ఇప్పటి వరకు చూస్తే 16.2 మిల్లీమీటర్లు పడాల్సి ఉండగా 51.3 మిల్లీమీటర్లు పడింది. ఈ నెలలో అత్యధికంగా 216 శాతం వర్షపాతం పడింది. మొత్తంగా జూన్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు చూస్తే 141.7 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదవ్వాల్సి ఉంది. కాగా ఇప్పటి వరకు పడిన వర్షపాతం 133.9 మిల్లీమీటర్లు మాత్రమే.

ఆగస్టులో పుట్లూరు మినహా అన్ని చోట్ల అధిక వర్షాలు

ఆగస్టు నెల ఇప్పటి వరకు అంటే 8వ తేది వరకు చూస్తే పుట్లూరు మండలం మినహా అన్ని మండలాల్లోనూ అధిక వర్షపాతం నమోదయింది. పుట్లూరులో19.3 మిల్లీమీటర్లు ఇప్పటి వరకు కురవాల్సి ఉండగా 14.3 మిల్లీమీటర్లు పడింది. సాధారణం కంటే 25.9 శాతం తక్కువగా పడింది. ఇక అధికంగా పడిన మండలాలు చూస్తే బెళుగప్ప మండలంలో అత్యధికంగా 693 శాతం అధికంగా వర్షం పడింది. ఈ నెలలో 14.5 మిల్లీమీటర్లు పడాల్సి ఉండగా 115.1 మిల్లీమీటర్లు వానపడింది. డీ.హీరేహాళ్‌లలో 12.6 మిల్లీమీటర్లకుగానూ 106 మిల్లీమీటర్లు వర్షపాతం పడింది. రాయదుర్గం 87 మిల్లీమీటర్లు, నార్పల 91 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది.

ఇప్పటికీ సగం మండలాలు వర్షాభావంలోనే

సీజన్ మొత్తంగా చూసినప్పుడు తొమ్మిది మండలాలు అధిక వర్షాలు పడగా, 12 మండలాలు సాధారణ వర్షపాతం నమోదయింది. పది మండలాలు వర్షభావంలో ఇప్పటికీ ఉన్నాయి. ఇక ఒక మండలం ఇప్పటికీ వర్షభావంలోనే ఉంది. అది పుట్లూరు మండలంలో ఇప్పటి వరకు వర్షాలు పడని మండలాల్లో ఉంది. ఏది ఏమైనా అదును దాటక పడుతున్న వర్షాలతో రైతులు ప్రధాన పంటలనుసాగు చేసుకోలేకపోయారు. ఇక ప్రత్యామ్నాయ పంటలవైపు చూడాల్సి వస్తోంది.

కోత కోసి అమ్మకానికి తీసుకెళ్తున్న టమోటా కాయలు

టమోటాకు తెగుళ్లు..!

- వర్షాలు వస్తుండడంతో పెరుగుతున్న తెగుళ్ల ఉధృతి
- ధర ఆశాజనకంగా ఉన్నా రైతుకు నష్టాలే
- జిల్లాలో 18,750 ఎకరాల్లో టమోటా సాగు
- కళ్యాణదుర్గం డివిజన్‌లో 15వేల ఎకరాలు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

జిల్లాలో టమోటా రైతులను తెగుళ్ల కష్టాలు వెంటాడుతున్నాయి. ప్రస్తుతం టమోటా ధర ఆశాజనకంగా ఉన్నా తెగుళ్లతో రైతులు కుదేలవుతున్నారు. పంట సాగు ప్రారంభం నుంచి వేలాది రూపాయల పెట్టుబడులను ఖర్చు చేశారు. తీరా కోత సమయానికి టమోటా కాయలకు మచ్చతెగుళ్లు రావడంతో పంట ఎందుకూ పనికి రాకుండా పోతోంది. ఈ మచ్చతెగుళ్లతో 70 శాతం పంట నష్టం జరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మచ్చతెగుళ్ల సోకిన కాయలను వ్యాపారులు కొనుగోలు చేయడం లేదు. పండిన పంటలో 70 శాతం కాయలకు ఈ తెగుళ్లు ఉండడంతో రైతులకు కనీసం పెట్టుబడులకు కూడా వెనక్కు రావడం లేదు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఈ తెగుళ్ల ఉధృతి మరింత ఎక్కువ అవుతోంది.

కళ్యాణదుర్గం డివిజన్‌లో అత్యధికంగా సాగు

పండ్ల తోటల సాగులో అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం డివిజన్ రైతులు ముందు వరుసలో ఉన్నారు. టమోటా పంట జిల్లా వ్యాప్తంగా 10 డివిజన్‌లలో 18,750 ఎకరాలలో సాగైంది. ఇందులో సుమారు 15,220 ఎకరాలు కళ్యాణదుర్గం డివిజన్‌లోని ఆరు మండలాల్లో సాగు జరిగినట్లు జిల్లా ఉద్యానవన అధికారులు చెబుతున్నారు.

ధరా ఆశాజనకంగా ఉన్నా నష్టమే..

ప్రస్తుతం దిగుబడి అందుతున్న టమోట 15కిలోల బాక్సు రూ.300 నుంచి రూ.500 వరకు ధర పలుకుతోంది. మచ్చతెగుళ్లు లేని కాయలు నాణ్యతగా ఉంటే బాక్సు రూ.500 తగ్గకుండా ధర వస్తోంది. ధర బాగా ఉండడంతో రైతులు ఆనంద పడ్డారు. మచ్చతెగుళ్లు రావడంతో ఒక్కసారిగా రైతుల ఆశలు ఆవిరయ్యాయి. మచ్చ తెగుళ్లు ఉన్న కాయలను వ్యాపారులు కొనేందుకు కూడా ముందుకు రావడం లేదు. కళ్యాణదుర్గం మార్కెట్, అనంతపురం, కడప, బెంగళూరు, హైదరాబాదు, కోలార్ పట్టణానికి టమోటాను రైతులు తరలించి అమ్మకాలు చేస్తున్నారు. అంతదూరం రవాణా ఛార్జీలు, కూలీల ఖర్చులు పోను రైతులకు నామమాత్రపు ఆదాయమే లభిస్తోంది. ఎలాంటి తెగుళ్లు రాకుంటే 15 కిలోల బాక్సులు ఒకఎకరాకు వెయ్యిదాక దక్కుతాయి. ప్రస్తుత రేటు ప్రకారం సరాసరి బాక్సుధర రూ.350 వేసుకున్నా ఎకరాకు రూ.3లక్షలకు పైగానే ఆదాయం వస్తుంది. మచ్చతెగుళ్ల కారణంగా 70 శాతం పంటను వ్యాపారులు బయట పడేయడంతో రూ.70 వేలకు మించి రైతుకు రావడం లేదు.

సాగులో ఉన్న టమోటా పంట

కౌలుకు తీసుకుని సాగుచేశా

శీర్పి గ్రామంలో ఎనిమిది ఎకరాలతోటను ఏడాదికి రూ.2.10లక్షలకు కౌలుకు తీసుకుని టమాట సాగుచేశా. సుమారు రూ.5లక్షల నుంచి రూ.6లక్షలు పెట్టుబడి పెట్టాను. ఇప్పటికే సుమారు 3వేల బాక్సులు టమోటా ను విక్రయించాను. బాక్సుధర రూ.300 నుంచి రూ.350 వరకు అమ్ముకున్నాను. ఇంకా 2వేల బాక్సులకు పైగా టమోటా దిగుబడి ఉంది. ప్రస్తుతం మచ్చ తెగుళ్ల ఆందోళనను కలిగిస్తోంది.

బాషా, కౌలురైతు, గంగవరం

వచ్చతెగుళ్ల నుంచి కాపాడుకోవాలి

టమోటా రైతులు మచ్చతెగుళ్ల నుంచి పంటను కాపాడుకునే చర్యలు చేపట్టాలి. ఆకులు, కాయలు, ఖాండంపై ఉబ్బెత్తుగా, గరుకుగా గోదుమరంగు మచ్చులు, లేత పసుపురంగులో మచ్చులు ఏర్పడుతాయి. వీటి నివారణకు కాపర్ ఆక్సీప్లోరైడ్ 30 గ్రాములు, స్ట్రెప్టోమైసిన్ ఒక గ్రాము, 10 లీటర్ల నీటిలో కలిసి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలి.

కృష్ణతేజ, హార్టికల్చర్ అధికారి.

కార్పొరేషన్‌లో లైంగికవేధింపులు..?!

పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

అనంతపురం నగర పాలక కార్పొరేషన్ కార్యాలయంలో ఓ ఉద్యోగినిపై సహచర ఉద్యోగి లైంగిక వేధింపుల పర్వం కలకలం రేపుతోంది. సదరు ఉద్యోగి వేధింపులు అధికం కావడంతో మహిళా ఉద్యోగిని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గడిచిన మూడు నెలల కాలం నుంచి తనను ప్రేమించాలని, పెళ్లి చేసుకోవాలని మహిళా ఉద్యోగినికి ఫోన్ సందేశాలను అదే కార్యాలయంలో పని చేసే ఓ ఉద్యోగి పంపుతున్నారు. మద్యం అలవాటు ఉన్న ఆ ఉద్యోగి ప్రతి రోజూ ఇలా వేధిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఆ తాగుబోతు ఉద్యోగి తన కుటుంబ సభ్యులతో తన సహ ఉద్యోగిని పెళ్లి చేసుకుంటానని చెప్పినట్లు సమాచారం. ఇది తెలుసుకున్న ఆ ఉద్యోగి కుమారుడు ఆగ్రహంతో తన తండ్రి సహ ఉద్యోగికి ఫోన్ చేసి బెదిరించినట్లు సమాచారం. ఈ వ్యవహారం కార్పొరేషన్‌లో చర్చకు దారి తీయడంతో మహిళా ఉద్యోగి ఈ సమ్యను తన విభాగం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తనకున్న సమస్యలు చాలవన్నట్లు ఈ వేధింపుల కారణంగా మరింత ఇబ్బందులు పడుతున్నానంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరిస్తామని ఉన్నతాధికారులు ఆమెకు తెలియజేశారు. ఇదే క్రమంలో వేధింపుల వ్యవహారంపై మహిళా ఉద్యోగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఉద్యోగుల వ్యవహారం కాకుండా ఈ విషయం బయటకు పొక్కకుండా విచారణ చేస్తున్నారు.

గతంలో సైతం ఇదే విభాగానికి చెందిన ఓ ఉద్యోగి ఇలాంటి వివాదాలతో పలు ఆరోపణలు ఎదుర్కొన్నారు. కొన్ని రోజుల తర్వాత ఆయన పొరుగు జిల్లాకు బదిలీపై వెళ్లారు ఓ ఉన్నతాధికారి సైతం నేరుగా ఓ ఉద్యోగితో సంబంధాలు కలిగి ఉన్నారని ఆరోపణలు ఎదుర్కొన్నారు. దీనికి తోడు సచివాలయ మహిళా ఉద్యోగులతో ఒక సమావేశంలో దుర్భాషలాడటం అప్పట్లో పెద్ద దుమారం రేపింది. మరో విభాగంలో మహిళ ఉద్యోగి ఉన్నతాధికారి నుంచి వేధింపులు ఎదుర్కొని తీవ్ర ఇబ్బందులు పడినట్లు తెలుస్తోంది. కార్పొరేషన్‌లో ఇలాంటి వేధింపుల పర్వానికి కళ్లెం వేసేలా ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకునేలా నిర్ణయాలు చేయాలని ఉద్యోగుల నుంచి డిమాండ్ వ్యక్తం అవుతోంది.

నేడు కదిరిదేవరపల్లి-తిరుపతి రైలు రద్దు

ప్రజాశక్తి-రాయదుర్గం

కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే ప్యాసింజర్(57406) రైలు సర్వీసును ఈ నెల 9వ తేదీ (శనివారం) రద్దు చేసినట్లు నైరుతి రైల్వే అసిస్టెంట్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ బిఎల్.శివకుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మైసూరు-బాగల్‌కోట్ ప్రత్యేక రైలు సర్వీసుకై కోచ్, కంపార్ట్‌మెంట్ అవసరమైనందున కదిరిదేవరపల్లి-తిరుపతి రైలును ఒక రోజు రద్దు చేయనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రైలు ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

పి-4 సర్వేను వేగవంతం చేయండి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 సర్వేను వేగవంతం చేయాలని ఎంపిడిఒ రంగనాయకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని 11 సచివాలయాల పరిధిలోని ఉద్యోగులు, నోడల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రస్తుత పంచాయతీ కార్యదర్శులపై పూర్తి బాధ్యత ఉందన్నారు. అలాగే నీడ్ అసెస్మెంట్ సర్వేను సిఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పి-4(పబ్లిక్- ప్రైవేట్-పీపుల్ -పార్టిసిపేట్) సర్వేను ఆగస్టు 15వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది పి-4 సర్వేను పూర్తి చేసి రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకోవాలని తెలిపారు.

వసతి గృహాలను పునరుద్ధరిస్తాం

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

కంబదూరు మండలంలోని తిమ్మాపురం గ్రామంలో మూతపడిన 4 బాలుర ఎస్సీ వసతి గృహాలతో పాటు ఆనంద నిలయాన్ని పునరుద్ధరిస్తామని సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బూ కొఠారి తెలిపారు. రూ. కోట్లు వెచ్చించి నిర్మించిన అధునాతన భవనాలను వినియోగంలోకి తీసుకురావాలని వారం రోజుల క్రితం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. దీంతో స్పందించిన ఖుష్బూ కొఠారి శుక్రవారం ఆ గ్రామం వెళ్లి మూతబడిన వసతి గృహాలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ వసతి గృహాలపై రూపొందించిన నివేదికను రాష్ట్ర స్థాయి అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిరుపయోగంలో ఉన్న భవనాలను వినియోగంలోకి తేవడానికి కృషి చేస్తామన్నారు. ఆమె వెంట కంబదూరు వార్డెన్ నాగరాజు, టిడిపి నాయకులు పైడిపాటి శ్రీకాంత్ ఉన్నారు.

అధికారం కోసం ఓట్ల తొలగింపు

బీహార్‌లో ఎన్డీఏ కూటమి దుశ్చర్య
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.రాంభూపాల్

ధర్మవరంలో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

బీహార్ రాష్ట్రంలో మళ్లీ అధికారం చేపట్టేందుకు అక్కడి ఎన్డీఎ కూటమి ప్రభుత్వం 80 లక్షల మంది ఓటు హక్కును జాబితా నుంచి తొలగించే దశ్చర్యకు పాల్పడిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ విమర్శించారు. బీహార్ రాష్ట్రంలో ఓటర్ల రద్దును నిరసిస్తూ శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణం అంబేద్కర్ సర్కిల్‌లో సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో గెలవాలన్న ఉద్దేశంతో బిజెపి దాదాపుగా 80 లక్షల మంది ఓట్లను గల్లంతు చేసిందన్నారు. గల్లంతైన ఓటర్లలో ఎక్కువమంది బడుగు, బలహీన, బిసి, మైనార్టీలు ఉన్నారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు వేస్తారన్న కారణంతో వీరందరి ఓట్లను కావాలనే తొలగించారన్నారు. అర్హులైన ఓటర్ల జాబితా నుంచి తొలగించి అక్కడి అధికార ఎన్డీఎ కూటమి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని దయ్యబట్టారు. తొలగించిన ఓటర్ల వివరాలను సుప్రీంకోర్టుకు అందించాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారులు స్పందించకుండా సమయం సరిపోదని తెలపడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ఓట్ల గల్లంతు వ్యవహారంలో ఆ రాష్ట్ర అధికార పార్టీ హస్తం ఉందన్న విషయం తేటతెల్లం అయ్యిందన్నారు. ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చే ఇలాంటి చర్యలను ఎన్డీఏ కూటమి మానుకోవాలని తెలియజేశారు. ఓట్ల తొలగింపుపై ఎన్నికల కమిషన్ సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న, ఈఎస్.వెంకటేష్, జెడ్పీ శ్రీనివాసులు, దిల్షాద్, లక్ష్మీనారాయణ, ఎ.మారుతి, జేవీ.రమణ,ఎల్ ఆదినారాయణ, వెంకటస్వామి పాల్గొన్నారు.

'బిజెపికి అధికారంలో ఉండే అర్హత లేదు'

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని ప్రతాప్‌రెడ్డి

విలేకరులతో మాట్లాడుతున్న గౌని ఉపేంద్రరెడ్డి

ప్రజాశక్తి-రాయదుర్గం

ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడుతున్న బిజెపికి అధికారంలో ఉండే అర్హత ఎంత మాత్రం లేదని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ నకిలీ, దొంగ ఓట్లను సృష్టించిడానికి భారత ఎన్నికల సంఘం బిజెపికి సహాయ పడుతున్నట్లుగా కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సాక్షాధారాలతో సహా నిరూపించారన్నారు. ఇదే అంశంపై బెంగళూరులో నిరసన ర్యాలీ చేపట్టారన్నారు. బెంగళూరు నగరంలోని సెంట్రల్ ఎంపి నియోజకవర్గంలో ఉన్న 6 లక్షల ఓట్లలో లక్షకు పైగా దొంగ ఓట్లు ఉన్నాయని నిరూపించడానికి 6 నెలల టైం పట్టిందన్నారు. సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ ఓటరు జాబితాను ఎలక్ట్రానిక్ మోడ్‌లో ఇస్తే దొంగ ఓట్లను ఇట్టే పసి గట్టవచ్చన్నారు. హర్యానా, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలతో పాటుగా దేశ వ్యాప్తంగా దొంగ ఓట్లతోనే బిజెపి ప్రభుత్వం యాంటి ఎంకంబరెన్సీ నుంచి నిలబడి మళ్లీ మళ్లీ గెల్చిందనడానికి మహాదేవపుర అసెంబ్లీ నియోజకవర్గం ఓ ఉదాహరణ అన్నారు. ప్రతి ఊరిలో బ్లడ్ బ్యాంకులు ఉన్నట్టే, ఇకపై న్యాయాన్ని కాపాడటానికి న్యాయవాదుల బ్యాంకులు అవసరమయ్యే సూచనలు ఉన్నాయన్నారు. నియోజకవర్గ ప్రజలకు బాసటగా ఒక న్యాయవాదుల బ్యాంకును త్వరలోనే ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు.

పాలాభిషేకం చేస్తున్న నాయీబ్రాహ్మణులు

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

కళ్యాణదుర్గం రూరల్ : పట్టణ నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అనంతపురం రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో సిఎం చంద్రబాబు, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులను ఆదుకున్న ఘనత అప్పటికి, ఇప్పటికి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. గతంలో కూడా ఆదరణ పథకం ద్వారా నాయీ బ్రాహ్మణులను ఆదుకున్నారన్నారు. ఆ తర్వాత 150 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ఇచ్చారన్నారు. ఇప్పుడు 50 యూనిట్లు పెంచి 200 యూనిట్లు చేశారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం గౌరవాధ్యక్షులు మల్లికార్జునస్వామి, యోగానంద, మోహన్, ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు రవి, ఉపాధ్యక్షుడు మంజునాథ్, నాయకులు తిమ్మప్ప, సుధాకర్, నరసింహులు, సురేంద్ర, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీటీకి మద్దతుగా రాస్తారోకో

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

ఆర్డీటీ విదేశీ నిధులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరిం చాలని దళిత, ఇతర ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పట్టణం లోని టి సర్కిల్‌లో రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఎంఆర్‌పిఎస్ అధికార ప్రతినిధి అక్కులప్ప, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్‌కుమార్, తాలుకా అధ్యక్షుడు లక్ష్మణమూర్తి, ఎల్‌ఆర్‌ఎస్ నాయకులు మందల రమేష్ మాట్లాడుతూ ఆర్డీటీకి ఎఫ్‌సిఆర్‌ఎను రెన్యువల్ చేసేలా కూటమి ప్రభుత్వం కేంద్రంలోని మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఆర్డీటీని కాపాడుకుందాం.. పేదల బతుకులకు అండగా నిలుద్దాం అంటూ నినాదాలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణిని విడనాడి ఆర్డీటీని కాపాడుకునేందుకు ముందుకురావాలని డిమాండ్ చేశారు. సుమారు గంట పాటు రాస్తారోకో చేయడంతో రాకపోకలు స్తంభించాయి. అంతకుముందు ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ధర్నా చేశారు. కార్యాలయ సిబ్బందిని బయటకు పంపి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిఎస్‌ఎస్ నాయకుడు తిప్పేనాయక్, వైసిపి నాయకులు బిక్కి హరి, షెక్షావలి, ఇతర సంఘాల నాయకులు నరసింహమూర్తి, సిబిటి తిప్పేస్వామి, మహలింగ, తదితరులు పాల్గొన్నారు.

ఎగువన కర్నాటక నుంచి బిటిపికి ప్రవహిస్తున్న నీరు

బిటిపిలో 1800 క్యూసెక్కుల నీరు చేరిక
ఆనందంలో ఆయకట్టు రైతులు

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

కళ్యాణదుర్గం, రాయదుర్గం రెండు నియోజకవర్గాల్లోని ప్రజలకు తాగునీరు, ఆయకట్టుకు సాగునీరు అందించే ఏకైక ప్రాజెక్టు బైరువానితిప్ప ప్రాజెక్ట్. ఐదు రోజుల నుంచి కురిసిన భారీ వర్షాలకు కర్నాటకలోని ఎగువ ప్రాంతం నుంచి ఈ ప్రాజెక్టుకు నీరు చేరడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భైరవాణి తిప్ప ప్రాజెక్టుకు ఎగువ భాగాన కర్నాటకలో 16 చెక్ డ్యాంలు నిర్మించడంతో కర్నాటక నుంచి బిటిపికి నీరు అందవని భావించిన రెండు నియోజకవర్గాల్లోని ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్న సమయంలో శుక్రవారం ప్రాజెక్టుకు నీరు చేరడం శుభ పరిణామం. ఓ వైపు కూటమి ప్రభుత్వం చేపట్టిన కాలువ పూడిక తీత పనులు, మరోవైపు ప్రాజెక్టుకు నీరు చేరడం పట్ల ఈ ప్రాంతం రైతులు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలంటే ప్రాజెక్టుకు నీరు రావడమే ఏకైక వనరు. ఈ విషయంపై ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఇరిగేషన్ నూతన జేఈ హరీష్ మాట్లాడుతూ ఇప్పటివరకు బైరవాని తిప్ప ప్రాజెక్టుకు 1800 క్యూసెక్కులు నీరు చేరిందని, భవిష్యత్తులో మరింత నీరు చేరే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.

దుర్గం పరిసరాల్లో
ఎలుగుబంటి సంచారం

ప్రజాశక్తి-రాయదుర్గం



శివాలయం వద్ద మెట్లపై సంచరిస్తున్న ఎలుగుబంటి

పట్టణంలోని కురాకుల గుట్ట శివాలయం వద్ద శుక్రవారం సాయంత్రం స్థానికులకు ఎలుగుబంటి కనిపించింది. బైపాస్ రోడ్డు పక్కన కురాకుల గుట్టపై శివాలయం మెట్ల వద్ద ఎలుగుబంటి సంచరిస్తుండగా స్థానికులు గుర్తించారు. కొంతకాలంగా ఎలుగుబంటి కురాకుల గుట్టలో నివసిస్తూ తరచూ బైపాస్ రోడ్డు, జాతీయ రహదారి, దుగ్గిలమ్మ ఆలయం, తదితర ప్రాంతాల్లో సంచరిస్తోంది. ఆయా ప్రాంతాల్లో ఎలుగుబంటి సంచరిస్తుండడాన్ని స్థానికులు పలుమార్లు గమనించారు. కురాకుల గుట్ట వద్ద గ్యాస్ గోడౌన్‌తో పాటు ముత్రాసు కాలనీ, రాజీవ్ గాంధీ కాలనీ ఉండగా చాలామంది నివాసం ఉంటున్నారు. ఆ పరిసరాల్లో పట్టపగలే ఎలుగుబంటి సంచరిస్తుండడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావడానికి భయపడుతున్నారు. ఇకనైనా అటవీశాఖ అధికారులు స్పందించి ఎలుగుబంటిని బంధించి నివాస ప్రాంతాలకు దూరంగా అడవుల్లోకి తరలించాలని ఈ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-శింగనమల

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎపి పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం శింగనమల తాలూకా యూనిట్ ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా ఎంఇఒ ఎం.నరసింహరాజు వ్యవహరించారు. తాలూకా అధ్యక్షులుగా బాబాఫకృద్దీన్, ఉపాధ్యక్షులుగా సుబహాన్, ప్రధాన కార్యదర్శిగా కె.ప్రతాప్, సంయుక్త కార్యదర్శిగా ఎం.కృష్ణయ్య, ట్రెజరర్‌గా ఎం.నిర్మలాదేవి, జిల్లా కౌన్సిలర్లుగా డి.క్రిస్టయ్య, ఎ.నరేంద్రబాబు ఎన్నికయ్యారు.

మహారాజశ్రీ గుత్తి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు లో
O.S.No.48/2024

Between:
అన్నవరం నారాయణ రెడ్డి S/o ఆదినారాయణ రెడ్డి D.No:2/30, బిదినంచెర్ల గ్రామము, సింహాద్రిపురం మండలము, కడప జిల్లా ...వాది

ఎదిరి

రామప్ప రమేష్ ...ప్రతివాది

To(ప్రతివాది)
రామప్ప రమేష్ S/o రామప్ప పెద్దన్న, #ప్లాట్ నెంబర్304, అహ్మదీయ అపార్ట్‌మెంట్, సంజీవనగర్ 3వ రోడ్డు, తాడిపత్రి టౌన్, అనంతపురం జిల్లా,

ప్రతివాదికి దావా సమన్లు

పై దావాలో వాది అన్నవరం నారాయణ రెడ్డి తనకు నీ నుంచి రావలసిన బాకి మొత్తమును రాబట్టుకొను నిమిత్తము నీ మీద పై కోర్టులో దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తము కోర్టు వారు 29-08-2025వ తేదినా వాయిదా వేసి ఉన్నారు. కావున పై తేదిన మీరు కోర్టు ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని ఉదయం 10:30 గంటలకు హాజరు ఆయీ మీ అభ్యంతరములు తెలుపుకొనవచ్చును లేని యడల కోర్టువారు దావాను మీ పరోక్షమున తీర్మానిము చేయుదురు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

శ్రీ.వి.సి.గంగాధర్,
న్యాయవాది,
గుత్తి

మహారాజ శ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. No.361/2024

Between:
C. బాల సుబ్బిరెడ్డి S/o కుల్లాయప్పD.No:7/35 పుట్లూరు గ్రామము మరియు మండలము, అనంతపురం జిల్లా ...వాది

ఎదిరి

పెల్లకూరి రాజారమేష్ S/o భాస్కర్, D.No:3/799/15-2 ,కృష్ణాపురం, తాడిపత్రి టౌన్, అనంతపురం జిల్లా ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పై దావాలో వాది తన ప్రనోటు భాకీ నీ నుండి వసూలు నిమిత్తము పై కోర్టు నందు దావా దాఖలు చేసియున్నాడు. పై దావాలో నీ హాజరు నిమిత్తము కోర్టువారు 02-09-2025వ తేదిన వాయిదా వేసియున్నారు. పై తేదిన పై విషయములో అభ్యంతరములున్న యెడల నీవు స్వయంగా కాని వకీలు ద్వారా గానీ ఉదయం 10:30 గంటలకు హజరై అభ్యంతరములు తెలుపుకొవచ్చును. లేని యెడల నీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

సి.రమేష్‌నాథ్ రెడ్డి,
కె.శంకర్ రెడ్డి,
డి.ఎస్.రామకృష్ణ,
సి.నవీణ,
వాది తరపు న్యాయవాదులు,
తాడిపత్రి

మహారాజశ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No.386/2024

ఆర్.భాస్కర్ నాయుడు S/o నరసింహులు, D.No:1/16-B జంబులపాడు గ్రామము, తాడిపత్రి మండలము, అనంతపురం జిల్లా ...వాది

ఎదిరి

పి.రాజారమేష్ S/o భాస్కర్, D.No 3/799-15-2, 9th రోడ్డు, కృష్ణాపురం, తాడిపత్రి టౌన్, అనంతపురం జిల్లా ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పై దావాలో వాది తనకు రావలసిన ప్రనోటు భాకీ వసూలు నిమిత్తము ప్రతివాదివైన నీ పై దావా దాఖలు చేసియున్నాడు. పై దావాలో నీ హాజరు నిమిత్తము కోర్టువారు 01-09-2025వ తేదిన వాయిదా వేసియున్నారు.పై విషయములో నీకు అభ్యంతరములున్న యెడల పై తేదిన పై కోర్టు ఎదుట ఉదయం 10:30 గంటలకు స్వయముగా కాని వకీలు ద్వారా కాని హజరై అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. లేని యెడల నీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

సి.రమేష్‌నాథ్‌ండ్డి,
కె.శంకరరెడ్డి,
డి.శివరామకృష్ణ,
వాది తరపు న్యాయవాదులు,
తాడిపత్రి

మహారాజ శ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. No.360/2024

Between:
C.C గోపాల్‌రెడ్డి S/o బాల సుబ్బిరెడ్డిD.No:7/35 పుట్లూరు గ్రామము మరియు మండలము, అనంతపురం జిల్లా ...వాది

ఎదిరి

పెల్లకూరి రాజారమేష్ S/o భాస్కర్. కృష్ణాపురం, తాడిపత్రి టౌన్, అనంతపురం జిల్లా ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పై దావాలో వాది అయిన తన ప్రనోటు భాకీ నీ నుండి వసూలు నిమిత్తము పై కోర్టు నందు దావా దాఖలు చేసియున్నాడు. పై దావాలో నీ హాజరు నిమిత్తము కోర్టువారు 09-09-2025వ తేదిన వాయిదా వేసియున్నారు. పై తేదిన పై విషయములో అభ్యంతరములున్న యెడల నీవు స్వయంగా కాని వకీలు ద్వారా గానీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టు ఎదుట హాజరై తెలుపుకోనవచ్చును. లేని యెడల నీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

సి.రమేష్‌నాథ్ రెడ్డి,
కె.శంకర్ రెడ్డి,
డి.ఎస్.రామకృష్ణ,
సి.నవీణ,
వాది తరపు న్యాయవాదులు,
తాడిపత్రి

మహారాజశ్రీ గుత్తి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు లో
I.A.No. 516 /2024 in O.S.No. 48 / 2024

Between:
అన్నవరం నారాయణ రెడ్డి S/o ఆదినారాయణ రెడ్డి D.No:2/30, బిదినంచెర్ల గ్రామము, సింహాద్రిపురం మండలము, కడప జిల్లా ...అర్జీదారుడు/వాది

ఎదిరి

రామప్ప రమేష్ ...రెస్పాండెంట్/ప్రతివాది

To(రెస్పాండెంట్/ప్రతివాది)
రామప్ప రమేష్ S/o రామప్ప పెద్దన్న, #ప్లాట్ నెంబర్304, అహ్మదీయ అపార్ట్‌మెంట్, సంజీవనగర్ 3వ రోడ్డు, తాడిపత్రి టౌన్, అనంతపురం జిల్లా,

రెస్పాండెంట్/ప్రతివాదికి నోటీసు

పై అర్జీలో అర్జీదారుడు అన్నవరం నారాయణ రెడ్డి పై దావాలో తీర్పుకు ముందు గుత్తి సీనియర్ జడ్జి గారి కోర్ట్ C.C.D లోని మీకు చెందిన రూ.27,30,330/- (ఇరవై ఏడు లక్షల ముప్పై వేల మూడువందల ముప్పై రూపాయలు) మొత్తమును జప్తుచేయమని పై కోర్టులో అర్జీని దాఖలు చేసి ఉన్నారు. సదరు అర్జీ మీ హాజరు నిమిత్తము కోర్టు వారు 29-08-2025 వ తేదిన వాయిదా వేసి ఉన్నారు. కావున పై తేదిన మీరు కోర్టు ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వార గాని ఉదయం 10:30 గంటలకు హాజరు ఆయీ మీ అభ్యంతరములు తెలుపు కొనవచ్చును లేని యడల కోర్టు వారు దావాను మీ పరోక్షమున తీర్మానము చేయుదురు

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

శ్రీ.వి.సి.గంగాధర్,
న్యాయవాది,
గుత్తి

ఉద్యానవన రైతులకు చేయూతనివ్వండి

ఎన్‌హెచ్‌బి డైరెక్టర్ ప్రియారంజన్‌కు ఎంపి అంబికా వినతి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో ఉద్యాన వన పంటల సాగు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి ఖర్చు చేయాలని నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ (ఎన్‌హెచ్‌బి) మేనేజింగ్ డైరెక్టర్ ప్రియారంజన్‌ను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఢిల్లీలో డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. సమగ్ర ఉద్యానవన అభివృద్ధి మిషన్ కింద అనంతపురం జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించి, వీటిని వేగవంతం చేయాలని సూచించారు. ఈ చర్చలో భాగంగా గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవన నిధులను సక్రమంగా వినియోగించకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రూ.505 కోట్లలో సుమారు రూ.300 కోట్లు విడుదల చేయకపోయిన విషయాన్ని అధికారులు వెల్లడించారని తెలిపారు. ఇప్పటికే కుప్పంలో ఏర్పాటైన (సిఒఈ)ను అనుసరించి, చిత్తూరు జిల్లా కుప్పం, పల్నాడు, అరకు ప్రాంతాల్లో కొత్తగా సిఓఈలు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో అరటి, పప్పాయ, చీనీ, దానిమ్మ, జామ, సపోటా, టమాటో వంటి ఉద్యానవన పంటల అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక సెంట్రల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేయాలని ఎంపీ అధికారులను కోరారు. రైతులకు కోల్డ్ స్టోరేజీలు, పోస్ట్ హార్వెస్ట్ ప్రాసెసింగ్ యూనిట్లు వంటి పెండింగ్ ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

వినతిపత్రం అందజేస్తున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

ఎంపికి రాఖీ కట్టిన ఎంపి బైరెడ్డి శబరి

రాఖీ కడుతున్న ఎంపి బైరెడ్డి శబరి

రాఖీ పండుగను పురస్కరించుకుని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణనకు రాఖీ కట్టారు. ఢిల్లీలోని పార్లమెంట్‌లో రాఖీ కట్టి తమ అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటారు.

In the Court of the Junior Civil Judge
Tadipatri
O.S NO:246/2024

Between:
P. Somi Reddy ...Plaintiff

AND

M. Umla Naik ...Defendant

Notice to the Defendant

To,
M. Umla Naik S/o. M. Naik, Business, Resident of Venkatampalle Thanda Village, Uravakonda Mandal. Anantapur District.
పై నెంబరు కేసులో Defendant అయిన మీ హాజరు నిమిత్తము 09-09-2025 వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(By the order of the Court)

A. KRISHNAIAH, M.A., LL.B.,Smt. A. RAJESWARI, M.A., M.L.,
Advocates, Tadipatri
Cell.No. 9441039819

IN THE COURT OF THE I St ADDL. JUNIOR CIVIL JUDGE ANANTHAPURAMU
O.S NO:525/2022

Between:
State Bank of India, RASMECC, Anantapuramu ...Plaintiff

AND

Janardhan Mens Gallery, by its prop K.Ramadevi.. ...Defendant

Notice to the Defendant

To,
Janardhan Mens Gallery, Anantapur by its prop K.Ramadevi W/o K.Janardhana Reddy, Business, D. No:14-42 C2/B1, Beside Old Bank of Baroda, Kamala Nagar, Anantapuramu
పై నెంబరు కేసులో Defendant అయిన మీ హాజరు నిమిత్తము 13-08-2025వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(By the order of the Court)

A.Suresh Kumar,
Advocate, Anantapur
9440204098

IN THE COURT OF THE IInd ADDL.JUNIOR CIVIL JUDGE ; ANANTHAPURAMU.
O.S.No: 1593/2023

Between:
Canara Bank.(Rep by its authorized officer, Manager & Authorised officer, Canara Bank, New Town Branch Anantapuramu) ...PLAINTIFF

AND

1.A.Vikaram
2.Tadimarri Mansoor ...DEFENDANTS

Notice to the Defendant No:2

To,
D2. Tadimarri Mansoor, S/o T.Md Farooq, D.No:19-3-572, Brahmin Street, Ananthapuramu
పై నెంబరు కేసులో 2 వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 06-10-2025 వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

CHILMAKURI SRINIVASULU,
Advocate, D.No.6-4-47, Maruthi Nagar, Ananthapuramu-Cell:9490122008

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE, ANANTAPURAMU
E.P.No. 452/2014 in O.S.No. 75/2004

Between:
Ballarapu Sankara Reddy ...PETITIONER/D.HR

AND

D. Puspa Leelavathi (died by L.Rs.) D. Jagadeesh Babu and others ...RESPONDENTS / J.DRS

Notice to J.Dr. No. 2 ,3 and 4

To,
J.DrNo.2: D.Jagadeesh Babu, S/o Late D.Ramadasu,, residing at Door No. 12-2-776, Ashok Nagar, Ananthapuram,
JDrNo.3: D.Karuna Kumari, W/o Bheemappa, residing at Door No. 12-339, Ashok Nagar, Ananthapuram,
J.Dr No.4: G.Suneela Devi, W/o G.Anjineyuilu,, residing at Door No. 12-339, Ashok Nagar, Ananthapuram.
పై నెంబరు కేసులో J.Drs. అయిన మీ హాజరు నిమిత్తము 18-08-2025వ తేదీ ఉదయం 10-30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడునని తెల్పడమైనది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

MUTHYALA CHANDRA SEKHAR
Advocate for D.Hr.,
Anantapuramu, Cell: 8328205335

దళిత యువకుడిపై దాడి అమానుషం

టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరులు దళిత యువకుడిపై చేసిన దాడి అమానుషంగా ఉందని టిడిపి అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ అన్నారు. శుక్రవారం టిడిపి జిల్లా కార్యాలయంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీధర్ చౌదరి, ఏడిసిసి బ్యాంక్ ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, ఏపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, తెలుగుయువత రాష్ట్ర తెలుగుయువత నాయకులు లక్ష్మీనరసింహా, తదితరులతో కలిసి విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ మాట్లాడారు. కలియుగ వేంకటేశ్వర స్వామి కొలువైన పవిత్రమైన తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి అనుచరుల ఆధ్వర్యంలో దళిత యువకుడిపై చేసిన క్రూరమైన దాడిని ఖండిస్తున్నామని తెలిపారు. ఈ దాడి కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దౌర్జన్యం మాత్రమే కాదు, ఇది దళిత సమాజం మీద వైసీపీ నాయకత్వం చూపిస్తున్న దమనకాండకు నిదర్శనం అన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

టిడిపి నాయకుడి మృతికి నివాళి

నివాళులర్పిస్తున్న మంత్రి

బెలుగుప్ప : అనారోగ్యంతో మృతిచెందిన మండల పరిధిలోని ఆవులెన్న గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు గోనుగుంట్ల శంకర్ నారాయణ చిత్రపటానికి మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. శంకర్‌నారాయణ గతనెల 31న అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో మంత్రి శుక్రవారం శంకర్‌నారాయణ స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజళి ఘటించారు. అనంతరం మృతుడు భార్య, కుమారులు, కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో తహశీల్దార్ అనిల్‌కుమార్, ఎస్ఐ శివ, టిడిపి నాయకులు శీర్పి శంకరయ్య, రాధాకృష్ణ, మల్లికార్జున, నరసాపురం మురళీ, పెద్ద తిప్పయ్య, ఇరుపాపల్లి రాధాకృష్ణ, సర్పంచు రామ్మోహన్, త్రివేదినాయుడు, వెంకటస్వామి, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కొత్త భవనం పూర్తయినా

పాతభవనంలోనే సేవలు

పెద్దవడుగూరులో ఆసుపత్రి మార్పుపై మీనమేషాలు.. ఇబ్బందుల్లో ఆసుపత్రి సిబ్బంది, రోగులు

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

పెద్దవడుగూరు ఆసుపత్రి నూతన భవనం

చాలాచోట్ల ఎన్నోఏళ్లుగా ప్రభుత్వ కార్యాలయాలను అద్దె భవనాలు, పురాతన భవనాల్లో నిర్వహిస్తూ కాలం నెట్టుకొస్తున్నారు. అయితే మండల కేంద్రంలో అధునాతన వసతులతో భవనం నిర్మించినా భవనంలోకి చేరే విషయంలో వైద్యశాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండటంపై పలు విమర్శలు వెల్లుతున్నాయి. మండల కేంద్రంలో ఉన్న ఆసుపత్రి భవనం పురాతనమైంది కావడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. గోడలు బీటలు బారాయి. కాన్పుల వార్డు, జనరల్ వార్డుల్లో పైకప్పు పెచ్చులు ఊడుతున్నాయి. చాలాకాలంగా భవన నిర్వహణ కూడా పట్టించుకోకపోవడంతో అక్కడ పరిస్థితి దారుణంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చొరవతో నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారు. అయితే నిర్మాణం కూడా పూర్తయి చాలాకాలమైంది. సుమారు ఏడాది క్రితం గత సెప్టెంబర్‌లో కలెక్టర్ వినోద్‌కుమార్ నూతన భవనాన్ని సందర్శించి, వెంటనే ఆసుపత్రిని ప్రారంభించుకోవాలని ఇక్కడి అధికారులకు సూచించారు. అయితే ఇప్పటికీ ఆసుపత్రి ప్రధాన ముఖద్వారం పనులు, సీసీ రోడ్డు నిర్మించకపోవడం బాధాకరం. ఆయా పనులను సత్వరం పూర్తి చేసి ఇక్కడే ఆసుపత్రిని నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. నిధుల కొరతతో ఈ చిన్నపని అసంపూర్తిగా మిగిలిపోయినట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందిస్తే అసంపూర్తి పనులు పూర్తి చేసి నూతన భవనంలోకి ఆసుపత్రిని మార్చాలని వైద్యసిబ్బంది, ప్రజలు కోరుతున్నారు.

చెడ్డపేరు తీసుకొస్తే సహించం

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం

తెలుగుదేశం పార్టీతోపాటు తనకు చెడ్డపేరు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. నగర అభివృద్ధి కోసం ఓర్పుతో ఉన్నానేగానీ, ఓర్పును చేతగానితనంగా భావిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యంగా గత ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన ఓ నాయకుడు ఇప్పటికీ కుట్రలు పన్నుతున్నాడన్నారు. అలాంటి వారి భరతం పడతానన్నారు. సాయినగర్‌లో ఎమ్మెల్యే అనుచరులు కబ్జాకు ప్రయత్నించారని.. మహిళను కారులో ఎక్కించుకుని వచ్చి ఒక నాయకుని చెంచా ప్రెస్‌మీట్‌లో చెప్పించాడని ఆరోపించారు. టిడిపి కార్యాలయాలపై దాడులు చేసే నీచ సంస్కృతి కలిగిన ఆ నాయకుడు చెప్పిన మాటలు విని, తాము చెప్పామని... స్టేషన్‌కు స్వయంగా బాధితులే వెళ్లి చెప్పిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. నగరంలో తనకు చెడ్డపేరు రావడానికి ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే స్వయంగా కార్యాలయానికి తనకు ఫిర్యాదు చేయాలని కోరారు. తన పేరును ఎవరు ఉపయోగించుకుని కబ్జాలకు పాల్పడాలని ప్రయత్నించినా కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.

'ఎబిసి' అనంతపూర్ బాక్స్ క్రికెట్ ప్రారంభం

ప్రజాశక్తి అనంతపురం

ఎబిసి ప్రాంగణంలో కేక్ కట్ చేస్తున్న నిర్వాహకులు పలువురు ప్రముఖులు

స్థానిక కళ్యాణదుర్గం రోడ్డు మధురానగర్ 3వ క్రాస్‌లో నూతనంగా నిర్మించిన ఎబిసి అనంతపూర్ బాక్స్ క్రికెట్‌ను ఎన్‌ఆర్‌ఐ రాయపాటి గంగన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అమర్ మాట్లాడుతూ అనంతపురంలో మొట్టమొదటిసారిగా ఎబిసి, బాక్స్ క్రికెట్, పికిల్ బాల్, బ్యాడ్మింటన్ ఒకేచోట ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం బాక్స్ క్రికెట్ ప్రారంభించామని, అతిత్వరలో పికిల్ బాల్ బ్యాడ్మింటన్ ప్రారంభిస్తామని చెప్పారు. ప్రస్తుతం క్రీడలు నిమిత్తం గ్రౌండ్ లేకపోవడంతో క్రీడాకారులు ఇబ్బంది పడుతున్నారని, అలాంటి వారిని దృష్టిలో ఉంచుకుని ప్రాక్టీస్, సంతోషం పంచుకునే విధంగా ఎబిసిని ప్రారంభించినట్లు తెలిపారు. ఇదే ప్రాంగణంలో ఓపెన్ స్నాక్స్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. 22 సెంట్ల స్థలంలో సుమారుగా 5000 స్క్వేర్ ఫీట్‌లో బాక్స్ క్రికెట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ అవకాశాన్నిప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రముఖులు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

'రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో'

పోస్టర్లు విడుదల చేస్తున్న వైసిపి నేతలు

యల్లనూరు : మండలంలోని కృష్ణాపురం, జంగంపల్లి, వెంకటాద్రిపల్లి, పాతపల్లి గ్రామాల్లో వైసిపి మండల కన్వీనర్ శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం 'రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు.. అధికారంలోకి వచ్చాక చేసిన మోసంపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాతపల్లి సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, తిరుపాల్‌రెడ్డి, విష్ణునారాయణ, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న 'జలకన్య' విన్యాసాలు

పెద్దఎత్తున తరలివస్తున్న ప్రజలు

ప్రజాశక్తి-అనంతపురం సిటీ



ఎగ్జిబిషన్‌లో కనువిందు చేస్తున్న జలకన్య



నగరంలోని రుద్రంపేట సమీపంలో ఏర్పాటు చేసిన 'జలకన్య' ఎగ్జిబిషన్‌లో జలకన్యను చూసేందుకు ప్రజలు వస్తున్నారు. ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా ఫిలిప్పీన్స్ దేశానికి చెందిన రేనా 'జలకన్య' చేసే విన్యాసాలు అక్కడికి విచ్చేసిన ప్రజలను ఆకట్టుకుంటున్నాయని నిర్వాహకులు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా రేనా మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి తనకు ఈత పైన ఆసక్తి ఉందని ఆ ఉద్దేశంతో ఇదే ఉపాధిగా మారిందని చెప్పారు. మూడు నుంచి నాలుగు గంటలపాటు నీటిలో ఉన్న ఆనందంగా ఆహ్లాదంగా ప్రజలకు సంతోషాన్ని పంచడం తనకు ఆత్మసంతృప్తిగా ఉందని చెప్పారు. ఇప్పటికి ఇండియాలో అనంతపురంలో తన కళతో ప్రజలను సంతోష్ పెట్టడం మనసుకు హాయిగా ఉందన్నారు. భారతదేశంలో తన ప్రదర్శన అనంతపురంలో 5వది అన్నారు. అనంతపురం ప్రజలు తన విన్యాసాలను ఆదరించటం సంతోషకరంగా ఉందన్నారు. తన ప్రదర్శనను తిలకించేందుకు పెద్ద ఎత్తున తరలివస్తున్న అనంత ప్రజానికానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎగ్జిబిషన్‌లో అనేక అమ్యూజ్మెంట్స్ ప్రజలకు స్వాగతం పలుకుతున్నాయని వివరించారు.

జెసిబితో పనులు చేయిస్తున్న టిడిపి నాయకులు

తురకపల్లిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఔదార్యం

ప్రజాశక్తి-గుత్తి

మండలంలోని తురకపల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్, మురుగు కాలువల సమస్యలను గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ విజయ్ భరత్‌రెడ్డి పరిష్కరిస్తున్నారు. ఇందులో భాగంగా విజయ్ భరత్‌రెడ్డి తన సొంత నిధులు రూ.20 వేలు వెచ్చించి జెసిబి ద్వారా గ్రామ సచివాలయం నుంచి ఎస్సీ కాలనీ వరకూ, చర్చి సమీపంలోని విద్యుత్ తీగలపై ఉన్న కంపచెట్లను తొలగించారు. బీసీ కాలనీ వద్ద అడ్డంగా ఉన్న చెట్లను తీసివేశారు. ఎస్సీ కాలనీలో మురుగు కాలువలో పూడిక తీశారు. 500 మీటర్ల వరకు ఉన్న మురుగు, వర్షం నీటిని తొలగించారు. ఎన్నో ఏళ్లగా ఉన్న సమస్యలను పరిష్కరించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాడిపత్రి రూరల్ : 33 కెవి విద్యుత్, 220 కెవి తేరన్నపల్లి విద్యుత్ ఉపకేంద్రాల్లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున తాడిపత్రి, పరిసర గ్రామాలతోపాటు యాడికి, పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలివేయనున్నట్లు తెలిపారు.

జీవో 77ను రద్దు చేయాలి

ఉరవకొండ : పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో 77ను రద్దు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షులు నందు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఈనెల 25, 26వతేదీల్లో కడపలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు శిక్షణ తరగతుల్లో ప్రణాళికలను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్‌డిఎస్ మండల నాయకులు తరుణ్, వంశీ, మధు, శివ, కృష్ణ, సూర్య, వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బృందం పరిశీలన

పుట్లూరు : కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపట్టిన పనులను కేంద్ర బృందం సభ్యులు పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని అరకటివేములలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీమ్ పర్యటించి దాదాపు 9 రకాల కేంద్ర ప్రభుత్వం పథకాల అమలు, పనులను పరిశీలించారు. ఇందులో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, హౌసింగ్, రీ సర్వే, స్వామిత్వ తనిఖీ చేశారు. అలాగే గ్రామసభలో పింఛనుదారులు, ఉపాధి హామీ శ్రామికులు, డ్వాక్రా మహిళలతో కలిసి పథకాలు అమలుపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ శివప్రసాద్, ఎపిడి పుల్లారెడ్డి, ఎపిఒ తులసీప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ఎన్‌ఆర్‌ఇజిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేంద్ర బృందం సభ్యులు

న్యాయం చేయాలని వేడుకోలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అవసరానికి డబ్బు అప్పు తీసుకుని తమ ఇంటిపత్రాలను తాకట్టు పెట్టి మార్టిగేజ్ పేరుతో పూర్తి రిజిస్ట్రేషన్ చేసుకుని తమ ఆస్తి కాజేయాలని చూస్తున్నారని, తమకు న్యాయం చేయాలంటూ అనంతపురానికి చెందిన ప్రదీప్, భారతి దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం అతిథిగృహం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడుతూ అనంతపురం నగరంలోని సాయి నగర్ 6వ క్రాస్‌లో 12-3-273 ప్లాట్ ఇల్లు, సాపులు ఉన్నాయని తెలిపారు. బోనాల సుమయ, బోనాల షరీఫ్ పేరుతో తమ ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిసిందన్నారు. తెలిసిన వెంటనే మీ పేరుతో ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తాము ప్రశ్నిస్తే ఇంకా కొనుగోలు చేయలేదు. ఆస్తి మీదే మేము ఇచ్చిన డబ్బులు ఇచ్చేస్తే ఈ ఆస్తి మీదే అవుతుందని నమ్మబలికారని తెలిపారు. ఇంటిపై సర్వ హక్కులు తమకే ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం పోలీసులు అధికారులు పరిశీలించి తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే దగ్గుపాటిపై దుష్ప్రచారం దుర్మార్గం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కొందరు ఉద్దేశ్వపూర్వకంగా దుష్ప్రచారాలకు పాల్పడటం దుర్మార్గంగా దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి అర్బన్ నాయకులు అన్నారు. శుక్రవారం టిడిపి అర్బన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహలు, తదితరులు మాట్లాడుతూ ఎమ్మెల్యేకి ఎలాంటి సంబంధం లేని విషయాల్లో ఆయన పేరు వాడుతూ గత కొన్ని రోజులుగా రాజకీయ కుట్రలు చేస్తున్నారన్నాని మండి పడ్డారు. నిన్నటి రోజున ఓ మహిళ తమ స్థలం వివాదంలో ఎమ్మెల్యేతో పాటు ఆయన బంధువుల పేర్లు చెప్పడం సరైంది కాదన్నారు. ఆమెకు అధికారులు ఎవరూ న్యాయం చేయకపోతే ఎమ్మెల్యే వద్దకు వచ్చి ఉంటే దానిపై ఖచ్చితంగా స్పందించేవారన్నారు. కానీ ఎవరో సబ్ రిజిస్ట్రార్ చెప్పారని ఎమ్మెల్యే, ఆయన వర్గీయుల పేర్లు ఎలా చెబుతారని మండిపడ్డారు. ఈ సంఘటనపై నిజా నిజాలు బయటకు వస్తాయని కుట్ర దారులకు తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈడిగ నాగభూషణం, రూపనగుడి రవి రాయల్, జయరాం నాయక్, కంటాదేవి, సుంకన్న, చందు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వ్యక్తి ఆత్మహత్య

మృతిచెందిన వెంకటరమణ

తాడిపత్రి రూరల్ : పేడలో కలిపే పసుపు రంగు పొడి ద్రావకం తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని ఊరుచింతల గ్రామంలో చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఊరుచింతల గ్రామానికి చెందిన గుంటి వెంకటరమణ (29) గ్రామంలో జరిగిన ఓ హత్య కేసులో నిందితుడు. దీనికితోడు మద్యానికి బానిస అయ్యాడు. మద్యం మత్తులో గురువారం రాత్రి ఆవు పేడలో కలిపే పసుపు రంగు పొడిని మధ్యములో కలిపి తాగాడు. తాగిన కాసేపటికి అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

కోమటికుంట్లలో చైన్ స్నాచింగ్

బాధితురాలితో మాట్లాడుతున్న పోలీసులు

పుట్లూరు : మండల పరిధిలోని కోమటికుంట్ల గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున నాగేశ్వరమ్మ మెడలోని చైన్‌ను గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. నాగేశ్వరమ్మ తమ ఇంటి ముందు కళ్లాపి చల్లుతుండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు మూడు తులాల బంగారం అపహరించినట్లు తెలిపారు. వెంటనే బాధితురాలు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు చేరుకని ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

పట్టుబడిన రేషన్‌ఐచర్‌తో విజిలెన్స్ అధికారులు

తాడిపత్రి రూరల్ : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంతోపాటు ఐచర్ వాహనాన్ని రెవెన్యూ, విజిలెన్స్ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. జిల్లా నిఘా అధికారి ప్రసాద్ ఆదేశాల మేరకు తాడిపత్రి నుండి బుగ్గ వైపు వెళ్లే రోడ్డు మార్గంలో సజ్జలదిన్నె క్రాస్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా తాడిపత్రి నుండి కర్ణాటక రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్న 147 క్వింటాళ్ల రేషన్ బియ్యం, తరలించే ఐచర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వాహనాన్ని సీజ్ చేసి డ్రైవర్ చాపల నాగేంద్ర, క్లీనర్ సురేష్, బియ్యం యజమాని సోమన్నగారి నాగార్జున, వాహన యజమాని చర్మాల రామచంద్రపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తాడిపత్రి రూరల్ పోలీసులకు ఆదేశాలను జారీ చేశారు. ఈ దాడుల్లో ఆర్‌వి, ఇఒ ప్రసాద్, ఎస్సై వెంకటప్రసాద్, ఏవో వాసుప్రకాష్, సిఎస్‌డిటి మల్లేష్‌ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.